సుమతి శతకము

13408

శ్రీరస్తు

బాలురకును బాలికలకును నీతిబోధింపను

# సుమతి శతకము.

పరాశరం సుబ్రహ్మణ్యశర్మ

గారిచే సంకీయ

శ్రీజనార్దన ముద్రణాలయమున ముద్రితం

ప్రకటింపబడినది.

ప్రథమ ముద్రణమున కాపీలు.

600

దీనిక్రయం 0—1—0

జనార్దన ప్రెస్, చిత్తూరు.

శ్రీ ర స్తు.

# సుమతి శతకము.

శ్రీరాముని దయచేతను నారూఢిగ స
కలజనులు నౌరాయనఁగా ధారాళ మై
ననీతులు నోరూరఁగఁజవులు పుట్ట నుడి
వెద సుమతీ. ౧

అక్కఱకు రానిచుట్టము మ్రొక్కినవర
మీని వేల్పు మోహరమునఁదా నెక్కిన
బాఱనిగుఱ్ఱము గ్రక్కున విడువంగవల
యు గదరా సుమతీ.

అడిగిన జీతంబియ్యని మిడిమేలపుదొర
ను గొల్చి మిడుకుటకంటెన్ వడిగల
యెద్దులఁ గట్టుక మడిదున్నుక బ్రతుక
వచ్చు మహిలో సుమతీ.

అడియాస కొలువుఁ గొలువకు గుడి
మణియము సేయ బోకు కుజనులతో

డఁక విడువక కూరిమి సేయును మడ
వినిదోడరయ కొంటి యరగకు సుమ
తీ. ౪

అధరము గదలియుఁ గదలక మధుర
ములగు భాషలుడిగి * మౌనవ్రతుఁడౌ
నధికార రోగపూరిత బధిరాంధకశవ
ముఁజూడఁ * బాపము సుమతీ. ౫

అప్పుగొని చేయువిభవము ముప్పుననఁ
బ్రాయంపుటాలు * ముష్కరునితపముం దఁ
ప్పరయనినుపురాజ్యము దెప్పర మైనీఁడ
గీడు * దెచ్చుర సుమతీ. ౬

అప్పిచ్చువాఁడు వైద్యుఁడు నెప్పుడు నె
డతెగక పాఱు * నేఱును దిఁజుఁడుం
జొప్పడినయూర నుండుము చొప్పడ
[illegible]యూరు * సొరకుము సుమతీ.

అల్లునిమంచితనంబును గొల్లనిసాహి
పద్యకోమలినిజముఁ। బొల్లునదంచినబి
య్యముఁ దెల్లనికాకులునులేవు తెలియు
రసుమతీ॥

ఆకొన్నకూడెయమృతము తాకొంచక
నిచ్చువాఁడె * దాతధరిత్రిన్ సోఁకోర్చు
వాఁడె మనుజుఁడు తేఁకువ గలవాఁడె
వంశ * తిలకుఁడు సుమతీ. ౯

ఆఁకలి యుడుగని కుడుపును వేఁకటి
యగు లంజపడుపు * విడువని బ్రతుకుం
బ్రాఁకొన్ననూతియుదకము మేఁకలపా
డియును రోఁత * మేదిని సుమతీ ౧౦

ఇచ్చునదె విద్య రణమునఁ జొచ్చున
దే మగతనంబు * సుకవీశ్వరులుఁ మె
చ్చునదె నేర్పు వాదుకు వచ్చునదే కీడు

సుమ్ము* వసుధను సుమతీ. ౧౧

ఇమ్ముగఁ జదువనినోరును నమ్మాయని
పిలిచి యన్న* మడుగని నోరుం దమ్ము
లఁ బిలువనినోరును గుమ్మరిమను ద్రవ్వి
నట్టి* గుంటర సుమతీ. ౧౨

ఉడు ముండదె నూటేండ్లనుబడి యుం
డదె పేర్మిఁ బాము* పదినూటేఁడ్లున్ మ
డువునఁ గొక్కెర యుండదె కడు నిల
బురుషార్థపరుఁడు* గావలె సుమతీ. ౧౩

ఉత్తమగుణములు నీచున కెత్తెఱఁగునఁ గ
లుగ నేర్చు* నెయ్యెడలందా నెత్తిచ్చి
కరఁగి పోసిన నిత్తడి బంగార మగునె*
యిలలో సుమతీ. ౧౪

ఉదకము ద్రావెడు హయమును మద
మున నుప్పొంగుచుండు* మత్తేభంబున్

మొదవు కడనున్న వ్రషభముఁ జదువని
యానీచు కడకుఁ జనకుర సుమతీ.

ఉపకారికి నుపకారము విపరీతము గాదు
సేయ* వివరింపంగా నపకారికి నుపకార
ము నెపమెన్నక సేయువాఁడు నేర్పరి సు-
మతీ॥ ౧౧

ఉపమింప మొదలు తియ్యన కపటం బె
డనెడను జెఱకు* కైవడి నేపో నెపము
లు వెదకును గడపటఁ గపటపు దుర్జాతి
పొందు* గదరా సుమతీ. ౧౨

ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటికా మ
టలాడి* యన్యులమనముల్ నొప్పింప
క తానొవ్వక తప్పించుక తిరుగువాఁడు
ధన్యుడు సుమతీ. ౧౩

ఒప్పుడు దప్పులు వెదకెడు నప్పురుషుని

గొలఁగూడ * దదియెట్లన్నఁ సర్పం
బుపడగనీడను గప్ప వసించినవిధంబు
గదరా సుమతీ. ౧౯

ఎప్పుడు సంపద గలుగును నప్పుడు బం
ధువులు వత్తు* రది యెట్లన్నం దెప్పలు
గ జెఱువు నిండిన గప్పలు పదివేలు చే
రు గదరా సుమతీ. ౨౦

ఏఱకుమీ కసుగాయలు దూఱకుమీ బం
ధుజనుల* దోషముసుమ్మీ పాఱకుమీ రణ
మందున మీఱకుమీ గురువులాజ్ఞ* మేది
ని సుమతీ. ౨౧

ఒకయూరికి నొకకరణము నొకతీర్పరి
యైన గాక* నొగి దఱుచైనం గకవిక
లు గాకయుండునె సకలంబును గొట్టు
వడక * సహజము సుమతీ. ౨౨

ఒల్లనిసతి నొల్లనిపతి నొల్లనిచెలికాని వి
డువ* నొల్లనివాఁడే గొల్లండుకాక ద
రలో గొల్లండును గొల్లఁడౌనె* గుణ
మున సుమతీ. ౨౩

ఓడల బండ్లును వచ్చును ఓడలు నాబం
డ్లమీద* నొప్పగ వచ్చున్ ఓడలు బం
డ్లునువలెనే వాడంబడు గలిమి లేమి వ
సుధను సుమతీ. ౨౪

కడు బలవంతుం డైనను బుడమినిబ్రా
యంపుటాలి* బుట్టినయింటం దడవుం
డ నిచ్చెనేనియు బడయుఁక నంగడికిఁ
దానె పంపుట సుమతీ. ౨౫

కనకపు సింహాసనమున శునకముఁ గూ
ర్చుండఁ బెట్టి* శుభలగ్నమునం దొనరఁ
[illegible]

ను విసరా సుమతీ. ౧

కపటకునొరగాలైనను సర్పమునకు రో
గమైన* సతితులువైన‌నా ముప్పనదరి
ద్రుడైనను తప్పదు మఱి దుఃఖమగుట త
థ్యము సుమతీ. ౨౭

కమలములు నీటి బాసిన గమలాప్తునిర
శ్మికి* కమలినభంగిం దమ తమనెల
వులు దప్పిన దమమిత్రులు శత్రులౌట*
తథ్యము సుమతీ. ౨౮

కరణము గరణము నమ్మిన మరణాంతక
మౌను గాని* మనలేదుసుమీ కరణము
ననసరి కరణము మఱి నమ్మక మమ్మికమనవలె సుమతీ. ౨౯

కరణముల ననుసరింపక విరసంబున దిన్న
తిండి* వికటించుసుమీ యిరుసున గం

దేన బెట్టక పరమేశ్వరుబండియైన బా
ఱదు సుమతీ. ౩౦

కరణము సాధైయున్నను గరిమదము
డిగినను బాము గఱవకయున్నను ధర
దేలుమీటకున్నను గరమరుదుగ లెక్క
గొనరు గదరా సుమతీ. ౩౧

కనుగాయ గఱచిచూచిన మసలకదన
యొగరుగాక మధురంబగునా పసగలు
గుయువతులుండగ బసిబాలల బొందు
వాడు పశువుర సుమతీ. ౩౨

కవిగానివాని వ్రాతయు నవరసభావము
లులేని నాతులవలపుం దవిలిచనుపంది
నేయని వివిధాయుధకౌశలంబు వృథ
రా సుమతీ. ౩౩

కాదుసుమీ దుస్సంగతి పోదుసుమీ కీర్తి

కాంత పొందినపిదప౯ వాదుసుమీ యి
ప్పించుట లేదుసుమీ సతులపలుకు లెక్క
ము సుమతీ. ౩౪

కాముకుడుదనిసివిడిచిన కోమలిబరవి
టుడుగవయ గోరుటయెల్లఁ బ్రేమము
న జెఱకుపిప్పికి జీమలువెస మూగినట్లు
సిద్ధము సుమతీ. ౩

కారణము లేనినగవును బేరణమునులేని
లేమ పృథివీస్థలిలో బూరణము లేని
బూరెయు వీరణములు లేనిపెండ్లి వృ
థరా సుమతీ. ౩౬

కులకాంతతోడ నెప్పుడు గలహింపకు
వట్టితప్పు ఘటియింపకుమీ కలకంఠి
కంట గన్నీరొలికిన సిరియింట నుండ
నొల్లదు సుమతీ. ౩౭

కూరిమిగల దినములలో నేరములెన్నఁ
డును గలుగ నేరవుమఱియా కూరిమి
విరసంబైనను నేరములే తోఁచుచుండు
నిక్కము సుమతీ. ౩౮

కొంచెపు నరుసంగతిచే నంచితముగ
గీడువచ్చు నదియెట్లన్నం గించిత్తు నల్లి
గఱచిన మంచమునకు బెట్లువచ్చు మ
హిలో సుమతీ. ౩౯

కోకొక్కలెల్లఁజదివిన జక్కనివాఁడైన
రాజ చంద్రుం డైనన్ మిక్కిలి రొక్క
ములియ్యక చిక్కదురా వారకాంత సి
ద్ధము సుమతీ. ౪౦

కొఱగాని కొడుకుపుట్టిన గొఱగామి
యె కాదుతండ్రి గుణములు జెఱుచుం
జెఱకుతుద వెన్నుపుట్టిన జెఱకునదీపెల్ల

జెలుచు సిద్ధము సుమతీ. ౪౧
కోమలి విశ్వాసంబును బాములతో జె
లిమియున్న భామలవలపుఁ వేములతి
య్యాదనంబును భూమీశులనమ్మికలును
బొంకుర సుమతీ. ౪౨
గడనగల మగనిజూచిన నడుగడుగున
మడుగులిడుదు రతివలుదమలో గడ
నుడుగుమగని జూచిన నడపీనుగువ
చ్చెననుచు నగుదురు సుమతీ. ౪౩
చింతింపకు కడచినపని కింతులువలతు
రనినమ్మ కెంతయుమదిలో నంతఃపుర
కాంతలతో మంతనములు మానుమిది
యె మతమురసుమతీ. ౪౪
చీమలుపెట్టిన పుట్టలు పాములకిర వైన
యట్లు పామరుడుదగఁ హేమంబుగూ

డబెట్టిన భూమీశులపాలజేరు భువిలో
సుమతీ. ౪౫

చుట్టములుగానివారలు చుట్టములము
నీకటంచు సొంపుదలిర్పన్ నెట్టుకొని
యాశ్రయింతురు గట్టిగ ద్రవ్యంబుగల్గు
గ గదరా సుమతీ. ౪౬

చేతులకు దొడవుదానము భూతులనా
థులకుదొడవు బొంకమిధరలో నీతియ
తొడవెవ్వారికి నాతికిమానంబుతొడవు
నయముగ సుమతీ. ౪౭

తడవోర్వక యొడలోర్వక కడువేగం
బడిచిపడిన గార్యంబగునే తడవోర్చి
న నొడలోర్చిన జెడిపోయినకార్యమె
ల్ల జేకుఱు సుమతీ. ౪౮

తనకోపమెతనశత్రువు తనశాంతమె త

నకురక్ష దయచుట్టంబౌ దనసంతోష
మెస్వర్గము తనదుఃఖమె నరకమండ్రు
తథ్యము సుమతీ. ౪౯

తనయూరితపసితనమును దనపుత్త్రునివి
ద్యపెంపు దనసతిరూపుం దనపెరటిచె
ట్టుమందును మనసున వర్ణింపరెట్టి మను
జులు సుమతీ. ౫౦

తనకలిమి యింద్రభోగము తనదుఃఖమె
సర్వలోక దారిద్ర్యంబుఁ దనచావు జల
ప్రళయము తనవలచినయదియొరంభ
తథ్యము సుమతీ. ౫౧

తనవారు లేనిచోటను జనవించుకలేని
చోట జగడముచోటఁ అనుమానమై
నచోటను మనుజునకును నిలువదగదు
మహిలో సుమతీ. ౫౨

తములను సేయనినోరును రమణుల
చను మొనలమీద రాయనిమేనుం గమ
లములు లేనికొలకును హిమధాముడు
లేనిరాత్రి హీనము సుమతీ. ౫౩

తలనుండు విషముఫణికిని వెలయంగా
దోకనుండు వృశ్చికమునకుం దలదోక
యనకనుండును ఖలునకు నిలువెల్లవిష
ము గదరా సుమతీ. ౫౪

తలపొడుగు ధనముబోసిన వెలయాలి
కి నిజములేదు వివరింపంగా దలదడవి
బాస జేసిన వెలయాలినినమ్మరాదు విను
రా సుమతీ. ౫౫

తలమాసిన నొలుమాసిన వలువలుమా
సినను బ్రాణవల్లభునైనం గులకాంతలై
నరోతురు తిలకింపగ భూమిలోన దిర

ముగ సుమతీ. ౫౬

తానను భవింపనర్థము మానవపతి జే
రుగొని తమతిభాగతమాగానల నీగలు
... తేనియ ...ముపజేరునట్టు తిర
ముగ సుమతీ. ౫౭

దగ్గఱగొండెము సెప్పెడు ప్రెగ్గడపలు
కులకు రాజు ప్రియుడైమతితా నెగ్గు ప్ర
జకాచరించుట బొగ్గులకైక ల్పతరువుబొ
డుచుట సుమతి. ౫౮

ధనపతిసఖుడైయుండిన నెనయంగా
శివుడుభిక్ష మెత్తగవలసెం దనవారి
కెంతగలిగిన దనభాగ్యమె తనకుగాక
తధ్యము సుమతి. ౫౬

ధీ...కు ...యుమేలది సారంబగు నారి
కేళ సలిలముభంగిన్ గౌరవమున మ

టిమీఁదట భూరిసుఖావహము నగును
భువిలో సుమతీ. ౬౦

నడువకుమీ తెరువొక్కటఁ గుడువకుమీ
శత్రునింట గూరిమితోడన్ ముడువకు
మీపరధనముల నుడువకుమీ యొరుల
మనసు నొవఁగ సుమతి. ౬౧

నమ్మకుసుంకరిజూదరి నమ్మకుమగసాలె
వాని నటువెలయాలిన్ నమ్మకుమంగడి
వానిని నమ్మకుమీవామహస్తు నవనిని సు
మతి. ౬౨

నయమున బాలుం ద్రావరు భయమున
ను విషమ్మునైన భక్షింతురుగా నయ
మెంత దోసకారియొ భయమే చూపం
గవలయు బాగుగ సుమతి. ౬౩

నరపతులు మేరదప్పిన దిరమొప్పఁగవి

ధవయిుంట దీర్ఘరిపైన గరణముకైదిం
కుడైనను మరణాంతక మౌనుగాని మా
నదు సుమతీ. ౬౪

నవరసభావాలంకృత కవితాగోష్ఠియు
ను మధుర గానంబును దానవివేకికెం
త జెప్పిన జెవిటికి స కూదినట్లు సిద్ధ
ము సుమతీ. ౬౫

నవ్వకుమీ సభలోపల నవ్వకుమీ తల్లి
దండ్రి నాథులతోడన్ నవ్వకుమీ పరస
తితో నవ్వకుమీ విప్రవరుల నయమగు
సుమతీ. ౬౬

నీరే ప్రాణాధారము నోరే రసభరితమైన
న నుడువుల కెల్లన్ నారే నరులకు రత్నము
ము చీరే శృంగార మండ్రు సిద్ధము సు
మతీ. ౬౭

పగవలదెవ్వరితోడను వగవంగావలదు
లేమి వచ్చినపిదపం దెగనాడవలదు స
భలను మగువకుమన సియ్యవలదు మ
హిలో సుమతీ. ౫౮

పతికడకు దన్నుగూర్చిన సతికడకును
వేల్పుకడకు సద్గురుకడకుఁ సుతుకడ
కురిత్త చేతుల మతిమ తులు చనరునీతి
మార్గము సుమతీ. ౫౯

పనిసేయు నెడలదాసియు ననుభవ
మున రంభ మంత్రి యాలోచనలం దన
భుక్తియెడల దల్లియు ననదనకులకాం
తయుండ నగురా సుమతీ. ౬౦

పరనారిసోదరుడై పరధనములకాసప
డక పరులకుహితుడై పరులు దనుబొగ
డ నెగడియు బరులలిగిన నలుగనతడు

పరముడు సుమతీ. ౭౧

వరసతి కూటమిగోరకు పరధనముల
కాసపడకు బరునెంచకుమీ సరిగాని
గోష్ఠి సేయకు సిరిచెడిచుట్టంబు కడకు
జేకుర సుమతీ. ౭౨

పరసతుల గోష్ఠినుండిన పురుషుడుగాం
గేయుడైన భువినిందపడుం బరసతిసు
శీలయైనను బరుసంగతి నున్ననింద పా
లగు సుమతీ. ౭౩

ఒరునాత్మ దలచుసతివిడు మఱుమాట
లుపలుకుసుతుల మన్నింపకుమీ వెఱపె
ఱుగని భటునేలకు తఱచుగసతి గవ
యబోకు తగదుర సుమతీ. ౭౪

పరులకునిష్టము సెప్పకు పొరుగిండ్లకుబ
నులులేక పోవకు మెపుడుం బరుగదిసిన

సతిగవయకు మెఱిగియు బిరుసైనహ
యము నెక్కకు సుమతీ. ౭౫

పర్వములసతులగవయకు మురిశ్వరు
కరుణనమ్మి యుబ్బకుమదిలో గర్వింప
నాలిబెంపకు నిర్వాహము లేనిచోట ని
లువకు సుమతీ. ౭౬

పలుదోమి సేయువిడియము తలగడిగి
ననాటినిద్ర తరుణులయొడలం బొల
యలుక నాటికూటమి వెలయింతని చె
ప్పరాదు వినరా సుమతీ. ౭౭

పాటెఱుగని పతికొలువును గూటంబున
కెఱుకపడని కోమలిరతియుం బేటెత్తి
జేయుచెలిమియు నేటికినెదు రీదినట్టు
లెన్నగ సుమతీ. ౭౮

పాలనుగలసిన జలమును బాలవిధంబు

ననె యుండు బరికింపంగా బాలచవిజె
ఱుచుగావున బాలనుడగు వానిపొందు
వలదుర సుమతీ. ౭౯

పాలసున కైనయాపద జాలింబడి తీర్చ
వలదు సర్వజ్ఞునకుం దేలగ్నిబడగబట్టి
న మేలెఱుగునె మీటుగాక మేదిని
సుమతీ. ౮౦

పిలువనిపనులకు బోవుట గలయనిసతి
రతియురాజు గాననికొలువుం బిలువని
పేరంటంబును వలవనిచెలిమియును జే
యు వలదుర సుమతీ. ౮౧

పురికిని బ్రాణముకోమటి వరికిని బ్రాణం
బునీరు వసుమతిలోనం గరికినిబ్రాణము
తొండము సిరికిని బ్రాణంబు మగువ సిద్ధ
ము సుమతీ. ౮౨

పులిపాలు దెచ్చియిచ్చిన నలవడగా
గుండెగోసి యఱచేనిడినం దలపొడు
గు ధనముబోసిన వెలయాలికి గూర్మిలే
దు వినురా సుమతీ. ౮౩

పెట్టినదినముల లోపల నట్టడవుల కైన
వచ్చు నానార్థములుం బెట్టనిదినముల
గనకపు గట్టెక్కిన నేమిలేదు గదరా
సుమతీ. ౮౪

పొరుగున బగవాఁడుండిన నిరవొందగ
వ్రాతకాఁడె యేలిక యైనన్ ధరగాపు
కొండెమైనను గరణాలకు బఁతుకులే
దు గదరా సుమతీ. ౮౫

బంగారు కుదువబెట్టకు సంగరమున
బాఱిపోకు సరసుడవైతే సంగడివెచ
ములాడకు వెంగలితోఁ జెలిమివలదు వి

నుడరా సుమతీ. ౮౬

బలవంతుడ నాకేమని బలువురతో నిగ్రహించి పలుకుట మేలా బలవంతమైన సర్పము చలిచీమలచేతజిక్కి చావదె సుమతీ. ౮౭

మండలపతి సముఖంబున మెండైన ప్రధానిలేక మెలగుటయెల్లం గొండంత మదపుటేనుగు తొండము లేకుండినట్లు దోచుర సుమతీ. ౮౮

మంత్రిగల వానిరాజ్యము తంత్రము సెడకుండ నిలుచు దఱుచుగ ధరలో మంత్రివిహీనుని రాజ్యము జంత్రపుగీలూడినట్లు జరుగదు సుమతీ. ౮౯

మాటకు బ్రాణము సత్యము కోటకు బ్రాణంబు సుభటకోటిధరిత్రిం బోటికి బ్రా

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వే
గపడక వివరింపదగుం గనికల్లనిజము దె
లిసిన మనుజుడె పో నీతిపరుడు మహి
లో సుమతీ. ౯౮

వీడెము సేయనినోరును జేడెలయధ
రామృతంబు జెందనినోరుం బాడంగ
రాని నోరును బూడిద కిరవైనపాడు
బొందర సుమతీ. ౯౯

వెలయాలివలన గూరిమి గలుగదుమఱి
గలిగెనేని కడతేఱదుగా బలువురు నడ
చెడు తెరువున బులుమొలవదు మొల
చెనేని పొదలదు సుమతీ. ౧౦౦

వెలయాలు సేయుబాసలు వెలయగ
నగసాలపొందు వెలమచెలిమియుం గల
లోన గన్నకలిమియు విలసితముగ న

రుడు బలవంతుండౌ గ్రావంబంతగ జంబు
సు మావటివా డెక్కినట్లు మహిలో సు
మతీ. ౬౪

వఱదైన చేనుదున్నకు కఱవైనను బంధు
జనుల కడ కేగకుమీ పరులకు మర్మము
సెప్పకు పిఱికికి దళవాయితనము పె
ట్టకు సుమతీ. ౬౫

వరిపంట లేనియూరును దొరయుండని
యూరుతోడు దొరకని తెరువున్ ధర
ను పతి లేనిగృహమును నరయంగారు
ద్రభూమి యనదగు సుమతీ. ౬౬

వలరసము సతికిబుట్టక బలిమినిదమకిం
చివిటుడు పైకొను చెల్లన్ మలయజము
సానమీదను జలముంపక తీసినట్టి చంద
ము సుమతీ. ౬౭

వినదగు నెవ్వరుసెప్పిన విన్నంతనె వే
గపడక వివరింపదగుం గనికల్లనిజములె
లిసిన మనుజుడె పోనీతిపరుడు మహి
లో సుమతీ. ౯౭

వీడెము సేయనినోరును జేడెలయధ
రామృతంబు జేఁదనినోరుం బాడంగ
రానినోరును బూడిద కిరవైనపాడు
బొందర సుమతీ. ౯౯

వెలయాలివలన గూరిమి గలుగదుమఱి
గలిగెనేని కడ తేఱదుగా బలువురు నడ
చెడు తెరువున బులుమొలవదు మొల
చెనేని పొదలదు సుమతీ. ౧౦౦

వెలయాలు సేయుబాసలు వెలయగ
నగసాలపొందు వెలమచెలిమియుం గల
లోన గన్నకలిమియు విలసితముగ న

రుఁడు బలవంతుఁడౌ గ్రావంబంతగ జంబు
ను మావటివాఁ డెక్కినట్లు మహిలో సు
మతీ. ౬౪

వఱదైన చేనుదున్నకు కఱవైనను బంధు
జనుల కడ కేఁగకుమీ పరులకు మర్మము
సెప్పకు పిఱికికి దళవాయితనము పె
ట్టకు సుమతీ. ౬౫

వరిపంట లేనియూరును దొరయుండని
యూరుతోడు దొరకని తెరువున్ ధర
నృపతి లేనిగృహమ్మును నరయంగా రు
ద్రభూమి యనదగు సుమతీ. ౬౬

వలరసము సతికిబుట్టక బలిమినిదమకిం
చివిటుఁడు పైకొను టెల్లన్ మలయజము
స్నానమీదను జలముంపక తీసినట్టి చంద
ము సుమతీ. ౬౭

విడువకు మేలినిపతి నిందసేయ కెన్న
డు సుమతీ. ౧౦౫

సిరిదా వచ్చినవచ్చును సలలితముగ
నారికేళ సలిలము భంగిఁ సిరిదాఁబో
యినబోవును గరిమ్రింగిన వెలగపండు
కరణిని సుమతీ. ౧౦౬

మదినొకని వలచియుండగ మదిచెడి
యొకక్రూరవిటుడు మానకతిరుగఁ బ
దిజిలుకపిల్లిపట్టిన జదువునెయా పంజర
మున జగతిని సుమతీ. ౧౦౭

పుత్త్రోత్సాహము తండ్రికి బుత్రుడు జన్మిం
చినపుడె పుట్టదు జనులా పుత్త్రుని గనుగొ
ని పొగడగ బుత్త్రోత్సాహంబు నాడు
పొందుర సుమతీ ౧౦౮

వేసరపుజాతిగానీ వీసముదా జేయున
ట్టి వ్యర్థుడుగానీ దాసికొడు కైనగానీ
కాసులుగలవాడె రాజు గదరా సుమతీ.

## ప్రకటన

# శ్రీ జనార్దనాఫీసు.

### ఇచ్చట విక్రయమునకు దొరకు పుస్తకములు.

1. ఆశ్వలాయనస్మార్త ప్రదీపిక 0-8-0 2. డిటో 2-వ భాగము 0-12-0 3. ఆశ్వలాయనపూర్వ ప్రయోగము సస్వరము గ్లేజు ప్రతి 1-కి 2-0-0 4. డిటో అపరము సస్వరము 1-4-0 5. ఋగ్వేద సంధ్యావందనము సటీక 0-2-0 6. యజుస్సంధ్యాసటీక చిన్నసైజు 0-4-0 7. యాజుషస్మార్త మంత్రపాఠము సస్వరము 1-8-0 8. డిటో 2-వ భాగము సస్వరము 1-8-0 9. యాజుషపూర్వ ప్రయోగము 1-8-0 10. డిటో అపరము సస్వరము 1-8-0 1. నాగప్రతిష్ఠాకల్పము సప్రయోగము 0-4-0 12. తులసీదామోదరవివాహము 0-2-0 13. రుద్రైకాదశీకల్పము 0-4-0 14. సీతారామజన్మోత్సవము కల్యాణోత్సవము 0-4-0 16. సామ్రాజ్యపట్టాభిషేకం సప్రయోగము రామపూజాక్రమము 0-8-0 17. మూర్తిప్రతిష్ఠాకల్పము 0-2-0 18. శివలింగప్రతిష్ఠాకల్పము 0-2-0 19. 14 వ్రతములకల్పము 0-8-0 20. అశ్వత్థవివాహకల్పము 0-2-0 21. మృతపుత్రత్వహార శింశుమార శాంతికల్పము 0-2-0 22. సువర్ణ కామధేను ప్రతిమాదానశాంతి 0-2-0 23. లక్షహరిద్రావ్రతకల్పము 0-2-0 24. తిరుమల భట్టీయమను ఋగ్వేదాపరసప్రయోగ ధర్మశాస్త్రము అశ్వలాయనయజ్ఞాజియింగ్రిగములో వెల్వడు.

మేనేజర్. పరాశరంసుబ్రహ్మణ్యశాస్త్రి.

జనార్దనాఫీసు, ఏలూరు.

13408